A1TV NEWS

నేటి ఆంధ్రప్రగతి
APTEL 2023/16425
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)
సెల్: 8121133006
9494220260
ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 96 శనివారం అక్టోబర్ 14 - 2023 పేజీలు 4. వేల :4 /



### ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజలకు మెరుగైన

# వైద్య సేవలు అందించాలి

ఆంధ్ర ప్రగతి తాడేపల్లి అక్టోబర్ 13:
రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం నిర్వహిస్తున్నా జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల్లో ప్రజలకు నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందించాలని సీఎం జగన్ వైద్య ఆరోగ్య శాఖ, కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 5,216 ఆరోగ్య సురక్ష క్యాంపుల నిర్వహించగా సగటున ఒక్కో క్యాంపులో 357 మందికి వైద్య సేవలు అందించినట్లు సీఎం జగన్ పేర్కొన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అత్యంత ప్రతిష్టాత్మకమైనదన్నారు. ఈ కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టనే కాదు, వైద్య ఆరోగ్య శాఖ ప్రతిష్టను కూడా పెంచుతుందన్నారు. రోగులు ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలతో పూర్తి స్థాయిలో సంతృప్తి చెందడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. వైద్య శిబిరాల్లో రోగులకు కల్పిస్తున్న సదుపాయాలు మెరుగ్గా ఉండాలని ఆదేశించారు.

2

**-రాష్ట్ర వ్యాప్తంగా నేటి వరకు 5,216 ఆరోగ్య సురక్ష క్యాంపులు.**
**-సగటున ఒక్కో క్యాంపులో 357 మందికి వైద్య సేవలు.**
**-కలెక్టర్లకు మరిన్ని నిధులు ఇవ్వాలని సీఎం జగన్ ఆదేశాలు.**



### చంద్రబాబుకు ప్రాణహాని ఉందా?

### జైల్లో హాయిగా, ఆరోగ్యంగా ఉన్నారు!

**- విజయసాయిరెడ్డి**

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్టై రాజమండ్రి కేంద్రకారాగారంలో ఉన్న టీడీపీ అధినేత నారా చంద్రబాబు ఆరోగ్యంపై ఆయన కుటుంబ సభ్యులు తెలుగుదేశం కేడర్ ఆందోళన వ్యక్తం చేస్తోంది. చంద్రబాబు ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉందనే సమాచారం తమకు తెలిసిందని, ఆయన ఆరోగ్య పరిస్థితిని బహిర్గతం కానివ్వడం లేదని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి ఎక్స్ వేదికగా తీవ్రంగా స్పందించారు. మాజీ ముఖ్యమంత్రులు, మంత్రులు చాలామంది జైలుకు వెళ్లారని, కానీ అచ్చన్నలా ఏ పార్టీ వాళ్ళూ ఇలా దిగజారుడు ఆరోపణలు చేయలేదని మండిపడ్డారు. కారాగారంలో ఆయనకు (చంద్రబాబుకు) ప్రాణహాని ఉందా? లోపల ఆయన హాయిగా, ఆరోగ్యంగా ఉన్నారని డాక్టర్లు చెప్పారని పేర్కొన్నారు. మెప్పుకోసం మీరు ఏదో ఒకటి చెప్పి మానసిక క్షోభకు గురిచేయకండని సూచించారు. ఇంటి భోజనంతో కూడా వెయిట్ లాస్ ఎలా అయ్యారో మీరే చెప్పాలన్నారు.



### నా తండ్రి కి స్టెరాయిడ్స్ ఇచ్చేందుకు కుట్ర జరుగుతోంది. - నారా లోకేష్

ఆంధ్ర ప్రగతి అమరావతి అక్టోబర్ 13:
తన తండ్రి చంద్రబాబు నాయుడుకు స్టెరాయిడ్స్ ఇచ్చేందుకు కుట్ర పడుతున్నారని అందువల్ల ఆయన ఆరోగ్యం పై తనకు ఆందోళనగా ఉందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సంచలన ఆరోపణ చేశారు. జైల్లో ఉన్న తన తండ్రి ప్రాణాలకు తక్షణ ముప్పు పొంచివుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆయనకు ఏదైనా జరిగితే సైకో జగన్ బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో అరెస్టయిన చంద్రబాబు నాయుడు ప్రస్తుతం రాజమండ్రి జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఆయన ఆరోగ్యం బాగా క్షీణించింది. డీ హైడ్రేషన్‌తో పాటు అలెర్జీకి కూడా గురయ్యారు. దీంతో తమ పార్టీ అధినేత ఆరోగ్యంపై టీడీపీ నేతలు తీవ్ర ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఆయన భార్య భువనేశ్వరి, కోడలు బ్రాహ్మణిలు ఆందోళన వ్యక్తం చేయగా, తాజాగా కుమారుడు లోకేశ్ కూడా ఆందోళన చెందుతూ ట్విట్టర్ వేదికగా ఆవేదన పంచుకున్నారు. చంద్రబాబు భద్రత నిస్సందేహంగా ప్రమాదంలో పడిందన్నారు. ఉద్దేశ్యపూర్వకంగా ఆయనకు హాని తలపెడుతున్నారని ఆరోపించారు. చంద్రబాబు ఆరోగ్యానికి తక్షణ ముప్పు పొంచివుందన్నారు. జైలు గదిలో దోమలు, కలుషిత నీరు ఉన్నాయన్నారు. బరువు తగ్గడం, ఇన్ఫెక్షన్లు, అలెర్జీలతో ఆయన బాధపడుతున్నారన్నారు. సకాలంలో వైద్యసాయం కూడా అందడం లేదని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా, చంద్రబాబుకు స్టెరాయిడ్స్ ఎక్కించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ వైద్యులు, అధికార యంత్రాంగం ఏం దాచేందుకు ప్రయత్నిస్తుందని లోకేశ్ ప్రశ్నించారు. చంద్రబాబుకు ఏదైనా జరిగితే అందుకు సైకో జగన్ బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

### చంద్రబాబు ఆరోగ్యం

# నిలకడగా ఉంది.



ఆంధ్ర ప్రగతి అమరావతి అక్టోబర్ 13:
ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్టై రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ సీఎం చంద్రబాబు నాయుడు అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు గురువారం రాత్రి హెల్త్ బులిటెన్ విడుదల చేశారు. చంద్రబాబు ఛర్మ సంబంధిత అస్వస్థతపై జైలు అధికారులు ప్రకటన విడుదల చేశారు.రాజమండ్రి ప్రభుత్వ ఆస్పత్రి నుంచి వచ్చిన వైద్యులు చంద్రబాబుకు పరీక్షలు నిర్వహించారు. వైద్యులు పరీక్షలు చేసి మందులను సూచించారని, ఆ మందులను చంద్రబాబుకు అందిస్తామని డిప్యూటీ జైలు సూపరింటెండెంట్ రాజ్ కుమార్ వెల్లడించారు. వారి సూచనల మేరకు చంద్రబాబుకు వైద్య సహాయం అందిస్తామని జైలు అధికారులు తెలిపారు.
చంద్రబాబు ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. ఎటువంటి భయాందోళన అపోహలకు గురికావద్దన్నారు. రాజమండ్రి సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ రాజ్ కుమార్ మాట్లాడుతూ.. చంద్రబాబుకు ఛర్మ సంబంధిత సమస్య గురించి జైలు అధికారులకు తెలియజేశారన్నారు. జైల్లో వైద్యాధికారిణి పరీక్ష చేసి తమకు నివేదిక ఇచ్చారని తెలిపారు.
తమ అభ్యర్థన మేరకు ప్రభుత్వ ఆస్పత్రి నుంచి ఇద్దరు ఛర్మ వ్యాధి నిపుణులు వచ్చి చంద్రబాబును పరీక్షించారని ఆయన చెప్పారు. చంద్రబాబు ఆరోగ్యం నిలకడగా ఉందని, ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని అన్నారు.
గత వారం రోజులుగా ఎండ తీవ్రతగా ఎక్కువగా ఉండటంతో చంద్రబాబు ఒక్కసారిగా కొద్ది రోజుల క్రితం డీహైడ్రేషన్ కు గురైన విషయం తెలిసిందే. తాజాగా, ఛర్మ సంబంధిత అస్వస్థతకు గురి కావడం గమనార్హం.
చంద్రబాబు హెల్త్ బులిటెన్ వివరాలు:
బీపీ: 140/80 టెంపరేచర్: సాధారణం పల్స్: 87 ఎస్పీఓ2: 97 హార్ట్: ఎస్1 ఎస్2 లంగ్స్: క్లియర్ ఫిజికల్ యాక్టివిటీ: గుడ్.
మరోవైపు, చంద్రబాబు ఆరోగ్య పరిస్థితిపై ఆయన కుటుంబసభ్యులు, టీడీపీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. మూడు రోజు ల క్రితమే డీహైడ్రేషన్ కు గురైనట్లు చెప్పినా.. ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోలేదని కుటుంబసభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మొదట్నుంచి చంద్రబాబును ఇబ్బంది పెట్టేలా ప్రభుత్వం చర్యలు ఉన్నాయని మండిపడ్డారు. చంద్రబాబు ఆరోగ్య సమస్యలపై కుటుంబసభ్యుల వినతిని కూడా అధికారులు పట్టించుకోలేదన్నారు. జైల్లో వసతులు కల్పించకుండా శారీరకంగా చంద్రబాబును ప్రభుత్వం ఇబ్బంది పెడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఎప్పుడు చూసినా పవన్ కల్యాణ్ వ్యక్తిగత జీవితం గురించి మాట్లాడడమేనా?:

### సీఎం జగన్ పై నాదెండ్ల విమర్శలు

ఇటీవల జనసేనాని పవన్ కల్యాణ్ పై ఏపీ సీఎం జగన్ చేసిన వ్యాఖ్యల పట్ల జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ తీవ్రంగా స్పందించారు.
ఎప్పుడు చూసినా పవన్ కల్యాణ్ వ్యక్తిగత జీవితం గురించి, జనసేన పార్టీని లక్ష్యంగా చేసుకుని మాట్లాడుతున్నారని మండిపడ్డారు.
ఒక ముఖ్యమంత్రి ఇంత దిగజారుడుతనంతో మాట్లాడుతుంటే రాష్ట్రంలో మహిళలందరూ గట్టిగా బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రతి జిల్లాలోనూ వీరమహిళలు ఈ దిశగా పోరాటానికి సిద్ధం కావాలని నాదెండ్ల పిలుపునిచ్చారు. "ఈ ముఖ్యమంత్రి ప్రతిసారి ఎందుకు ఇలా కించపరిచే విధంగా, రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతున్నాడో తేల్చుకుందాం. ఈ ముఖ్యమంత్రికి సంస్కారం నేర్పిద్దాం... అందుకోసం కార్యాచరణ రూపొందించుకుందాం. మానసిక స్థితి సరిగా లేక, ఇచ్చిన హామీలు నిలబెట్టుకోలేక, పరిపాలించలేక, అభివృద్ధి చేయలేక, ఈ రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టేసిన ఫ్రస్ట్రేషన్ తో మాట్లాడుతున్నాడు" అని నాదెండ్ల విమర్శించారు.



# డోన్ రూరల్ పోలీస్ స్టేషన్ ఎన్ డి పి ఎస్ యాక్ట్ కేసులోని ముద్దాయిల అరెస్టు.

-రూ 50,10,816/- విలువ గల 184 సెల్ ఫోన్లు, రెండు మారుతి స్విఫ్ట్ కార్లు మరియు మూడున్నర కిలోల గాంజ రికవరీ. -నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి .



ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 13:
Cr.No. 143/2023 U/s. 20(b)(ii)(B) of NDPS Act
Cr.No .129/2023 u/sec 406,408 r/w 34 IPC of Dhone Rural PS
ఫిర్యాది బల్జిత్ సింగ్ మేనేజర్ ఇన్స్టెంట్ ట్రాన్స్పోర్ట్ సొల్యూషన్ హర్యానా రాష్ట్రం
పై కేసులోని ముద్దాయిల పేర్లు

1. వాజిద్ ఖాన్ ఏ వాహిద్, వయస్సు 23 సంవత్సరాలు, %ం/శీ% లేట్ సుబే ఖాన్, మలాకా గ్రామం, తవురు తాలూక, నుహ్ జిల్లా, హర్యానా రాష్ట్రం,
2. షరీఫ్ ఖాన్, ఏ షరీఫ్ వయస్సు 32 సంవత్సరాలు %ం/శీ% హాజీ ఫజర్, జిమ్ రావట్ బందరువాస్ గ్రామము, నగీన తాలుక, నుహ్ జిల్లా, హర్యానా రాష్ట్రము,
3. సునిల్ బాను దాసు, వయస్సు 46 సంవత్సరాలు %ం/శీ% బాను దాసు, నా స్వగ్రామం హటైమోడే స్కూల్, హుడికేశ్వర్, నాగపూర్, మహారాష్ట్ర రాష్ట్రం. నేను ఇప్పటికీ సుమారు 13 సంవత్సరాల క్రిందట నుండి 9-91/243, ఖుషీ గార్డెన్, వెస్ట్ గాంధీ నగర్, నగరం, హైదారాబాద్ సిటీ

13.10.2023వ తేదీ ఉదయం 9.00 గంటలకు హైదారాబాద్ - బెంగళూరు %చీం%-44 లోని డోన్ మండలం, తాటిమానుకొత్తూరు గ్రామం, ఊరి బయట గల మేవాత్ ధాబా ముందు ముగ్గురు వ్యక్తులు 1) వాజిద్ ఖాన్ 2) షరీఫ్ ఖాన్ ఇద్దరిదీ మేవత్ జిల్లా, హర్యానా రాష్ట్రం 3) సునీల్ భాను దాస్, హైదరాబాద్. రెండు మారుతి స్విఫ్ట్ కార్లు పెట్టుకొని అనుమానస్పదంగా ఉండినారని రాబడిన సమాచారం మేరకు డోన్ రూరల్ పిఎస్ ఎస్ఐ మరియు వారి సిబ్బంది పెద్దమనుషులతో పాటు పైస్థలమునకు వెళ్లి పరిశీలించగా, పై ముగ్గురి స్వాధీనంలో ఉన్న మూడున్నర కిలోల గంజాను 184 సెల్ ఫోన్ లను మరియు రెండు కార్లను స్వాధీన పరుచుకుని అరెస్టు చేయడం జరిగింది.

ఈ నేరస్తులు అక్టోబర్ 11వ తేదీ జరిగిన ఇన్స్టంట్ ట్రాన్స్పోర్ట్ సొల్యూషన్ హర్యానా స్టేట్ కంపెనీకి సంబంధించిన కంటైనర్ రిజిస్ట్రేషన్ నెంబర్ %చీూ 01 ాఖీ% 2205 నందు 722 మొబైల్ ఫోన్లు దొంగలించిన కేసులో ముద్దాయిలుగా ఉన్నారు

ఐ టి ఎస్ మేనేజర్ బల్జిత్ సింగ్ ఫిర్యాదు మేరకు కంటైనర్ డ్రైవర్స్ అయిన వాజిద్ ఖాన్ మరియు రాహిల్ మాత్రమే ముద్దాయిలు కానీ సెల్ ఫోన్ ల కేసులోని మొదటి ముద్దాయి అయిన వాజిద్ ఖాన్ స్టేట్మెంట్ ప్రకారం కంటైనర్ లోని సెల్ ఫోన్ లను తీసుకొని వెళ్ళుటలో అత్యంత ముఖ్యమైన సూత్రధారుడు హర్యానా రాష్ట్రం నకు చెందిన నయీమ్ అని తెలిసింది.

ఐ టి ఎస్ కంపెనీలో డ్రైవర్ గా పనిచేస్తున్న వాజిద్ ఖాన్, తావుర్ తాలూకా, మేవత్ జిల్లా, హర్యానా రాష్ట్రం తో పరిచయం చేసుకొని అతని సహాయంతో హర్యానా రాష్ట్రంకి చెందిన కొందరు వ్యక్తులు పరిచయం చేసుకొని హైదరాబాద్ కు చెందిన సునీల్ తో కలిసి గురుగ్రామ్ జిల్లాలోని %ఖీశ్రీఅజూ ఝతీ% గోడౌన్ నుండి బెంగళూరు %ఖీశ్రీఅజూ ఝతీ% గోడౌన్ కు వాజిద్ ఖాన్ మరియు రాహిల్ లు డ్రైవర్లుగా 09.09.2023 వ తేదీన మధ్యాహ్నం బయలుదేరిన ఐ టి ఎస్ కంపెనీ కంటైనర్ లోని మొబైల్ ఫోన్లను దొంగలించేందుకు ప్లాన్ చేసి 10/11.9. 2023 వ తేదీల లో రాత్రి సమయంలో ఆదిలాబాద్ దగ్గరలో హైవే ప్రక్కల కంటైనేర్ ను ఆపి దాని డిజిటల్ లాక్ మరియు లాక్ లను గ్యాస్ కట్టర్ తో కట్ చేసి దానిలోకి నయం మనుషులు ముగ్గురు ఎక్కి హైదరాబాద్ వైపుకు వెళుతూ ఉండగా 722 సెల్ ఫోన్లను సంచులలో మూటలు కట్టి చేగుంట వద్ద కంటైనర్ను ఆపి అక్కడ నయింకు చెందిన కారులో మరియు సునీల్ కి చెందిన కారులో 12 సంచులకు నింపుకొని కంటైనర్ను బెంగళూరుకు తీసుకెళ్లి వదిలిపెట్టమని చెప్పి రాహిల్ మరియు నయీం మనిషి మరొక డ్రైవర్ తో పంపి మిగిలిన వారందరూ దమ్మాయిగూడ హైదరాబాదులోని సునీల్ వాళ్ళ ఇంటికి వెళ్లారు. ఆ కంటైనర్ ను తీసుకొని ఇద్దరు డ్రైవర్లు బెంగళూరుకు పోవుతుంటే ఐటిఎస్ కంపెనీవారు ఫోన్ చేసి కంటైనర్ లాక్ లు వీడియో కాల్ చేసి చూపించమని రెండువ డ్రైవర్ అయిన రహిల్ ను అడుగుచున్నందుకు వారు ఆ కంటైనర్ను డోన్ మండలం ఓబులాపురం మిట్ట వద్ద విడిచిపెట్టి వెళ్లారు. బుధవారం నాడు మైన్ డ్రైవర్ వాజిద్ ఖాన్, నయిం మరియు ఇతర నయీం గ్యాంగ్ సభ్యులందరూ కొన్ని సెల్ఫోన్లను సునీల్ ఇంట్లో పెట్టి మిగతా వాటిని మారుతి స్విఫ్ట్ కార్ %ఎ=%-96 9635 మరియు మహేంద్ర థార్ వెహికల్ హర్యానా రాష్ట్రం కు తీసుకెళ్లారు.

శుక్రవారంఉదయం రెండు కార్లతో పాటు మూడున్నర కిలోల గాంజ మరియు సెల్ఫోన్లను స్వాధీనం చేసుకున్న డోన్ రూరల్ పిఎస్ ఎస్.ఐ పి.సుధాకర్ రెడ్డి అతని సిబ్బందిని మరియు అదేవిధంగా సెల్ఫోన్లను దొంగలించిన కేసులో జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు హర్యానా రాష్ట్రం నకు పోయి నేరాన్ని చేదించుటలో మరియు నేరస్తులను పట్టుకొనుటలో తీవ్ర ప్రయత్నాలు చేసిన డోన్ రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్, స్పెషల్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ సిఐ షాదిక్ అలీ, సిసిఎస్ సిఐ రామకృష్ణ, డోన్ రూల్ ఎస్ఐ పి.సుధాకర్ రెడ్డి మరియు ఎస్ఐ రాకేశ్ లను మరియు టీం ను లీడ్ చేసిన డోన్ ట్ డి.ఎస్.పి శ్రీ.వై.శ్రీనివాస రెడ్డి ని నంద్యాల జిల్లా ఎస్పీ.శ్రీ.రఘువీర్ రెడ్డి ఐపీఎస్ అభినందించడమైనది.

ఈ కార్యాక్రమంలో జిల్లా ఎస్పీ తోపాటు అడిషనల్ ఎస్పీ జి.వెంకట రాముడు ,డోన్ సి ఐ లు ప్రవీణ్ సి సి ఎస్ సి ఐ రామకృష్ణ ఎస్సై సుధాకర్ రెడ్డి,రాకేష్ పాల్గొన్నారు



# నంద్యాల నగరానికి చేరుకున్న శౌర్య జాగరణ యాత్ర.

ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 13:
విశ్వ హిందూ పరిషత్ స్థాపించి 60 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా దేశవ్యాప్తంగా బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 30 నుంచి అక్టోబర్ 14 వరకు జరిగే శౌర్య జాగరణ యాత్రను నంద్యాల జిల్లాలో అహోబిలం పుణ్యక్షేత్రం నుంచి ప్రారంభించి 14 రోజులుగా నంద్యాల జిల్లా అంతా పర్యటించి శుక్రవారం నంద్యాల నగరానికి చేరుకుందని బజరంగ దళ్ రాష్ట్ర కో- కన్వీనర్ పోలేపల్లి సందీప్ అన్నారు.నగర అధ్యక్షులు వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ యువతలో దేశభక్తి , ధర్మనిష్ట పెంపొందించి హిందూ సమాజ సంఘటనలో ముందు ఉండేలా ప్రేరణ కలిగించడానికి జిల్లా వ్యాప్తంగా శౌర్య జాగరణ యాత్ర చేయడం జరుగుతుందన్నారు. శనివారం అనగా 14 అక్టోబర్ నాడు స్థానిక స్టేటుబ్యాంక్ కాలనీ రామాలయం లో ముగింపు కార్యక్రమం ఉంటుందని అందరూ తప్పక పాల్గొనగలరని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యార్థి ప్రముఖ్ కమ్మయ్య , జిల్లా నాయకులు నాగరాజు , వరప్రసాద్ , సత్యనారాయణ , రామ మద్దయ్య , చంద్ర శేఖర ప్రసాద్ మరియు విశ్వనగర్ కాలనీ వాసులు యాత్ర రథానికి ఘన స్వాగతం పలికారు.

# చంద్రబాబుకు ఏమైనా జరిగితే రాష్ట్రం అగ్నిగుండంగా మారుతుందని హెచ్చరించిన ఎన్.ఎమ్.డి ఫరూక్.




ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్13:
జైల్లో చంద్రబాబు ప్రాణాలకు ముప్పు పొంచి ఉందని ఆయనను వెంటనే ఆసుపత్రికి చేర్చాలని నంద్యాల పట్టణంలో పెద్ద ఎత్తున నిరసన తెలిపారు ఎన్.ఎమ్.డి ఫరూక్ భూమా బ్రహ్మానంద రెడ్డి. జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ గౌడ్ఈ సందర్భంగా ఫరూక్ మాట్లాడుతూ రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడి ఆరోగ్య పరిస్థితిపై పదే పదే ఆయన కుటుంబసభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్న వైసీపీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరికాదనిఅపరిశుభ్రమైన పరిసరాల మధ్య ఆయనను జైల్లో నిర్బంధించడం హృదయ విదారకరమని 74 ఏళ్ల వయసు దృష్ట్యా ఆయన తీవ్ర అనారోగ్యానికి గురువుతున్నారని చంద్రబాబు వ్యక్తిగత వైద్యనిపుణులు ఆయనకు తక్షణ వైద్య సహాయం అవసరమని అంటున్న వైసీపీ నాయకులు మరియు సకల శాఖ మంత్రి సజ్జల ఇష్టం వచ్చినట్లు మాట్లాడడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు జైల్లో చంద్రబాబుకు ఏమైనా జరిగితే రాష్ట్రం అగ్నిగుండంగా మారుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మనియర్ ఖలీల్.మాజీ కౌన్సిలర్ కొండారెడ్డి.దూమవత్ స్వామి నాయక్. గోవింద్ నాయుడు. సుహైల్ రానా. తదితరులు పాల్గొన్నారు

# ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి. సీఎం జగన్

వైద్య శిబిరాల నిర్వహణ, వసతులపై కలెక్టర్లకు ప్రత్యేక ఆదేశాలు ఇవ్వాలని, శిబిరాల నిర్వహణకు కలెక్టర్లకు మరిన్ని నిధులు ఇవ్వాలని ఉన్నాతాధికారులను సీఎం జగన్ ఆదేశించారు. తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో వైద్య ఆరోగ్య శాఖపై శుక్రవారం నాడు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ జగనన్న సురక్ష కార్యక్రమంపై సీఎం జగన్ కు వివరాలు అందించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా అక్టోబరు 11, 2023 వరకు 1,22,69,512 కుటుంబాలపై ఆరోగ్య సర్వే చేసినట్లు వివరించారు. ఇప్పటివరకు 3,17,65,600 మందిని ఆరోగ్య సిబ్బంది కవర్ చేసినట్లు తెలిపారు. దీనిపై సీఎం జగన్ మాట్లాడుతూ గ్రామాలు, పట్టణాల్లో వైద్య శిబిరాలను నిర్వహిస్తూనే చికిత్స అవసరమని గుర్తించిన వారి ఆరోగ్యం బాగు అయ్యేంత వరకూ చేయిపట్టుకుని నడిపించాలని అధికారులకు సూచించారు.

దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న పాత పేషెంట్ల విషయంలో వైద్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని, చికిత్స అనంతరం వీరు వాడాల్సిన మందులు ఎంత ఖరీదైనా సరే వారికి అందించాల్సిన బాధ్యత ఉందని సీఎం జగన్ అన్నారు. క్రమం తప్పకుండా వారికి చెకప్లు చేసే బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఆరోగ్య శ్రీలో కవర్ కాకుండా గతంలో చికిత్సలు చేయించుకున్న పాత రోగుల విషయంలో శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. ఆరోగ్య పరంగా, చికిత్సల పరంగా, చెకప్ల పరంగా, మందులపరంగా ఎవరికి ఏ అవసరాలు ఉన్నా వారికి అవి తీర్చే దిశగా ఈ ఆరోగ్య సురక్ష క్యాంపులు పనిచేయాలన్నారు. మూడు దశలుగా విభజించి ఆరోగ్య సంరక్షణ చర్యలు తీసుకోవాలని, దీని కోసం ప్రతి సచివాలయం వారీగా ఇలా ఎవరెవరు ఉన్నారనేది వివరాలు తీసుకోవాలని దీనికి అవసరమైన నిధులను ప్రభుత్వం వెంటనే సమకూరుస్తుందన్నారు. విలేజ్ క్లినిక్, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్లతో దీన్ని అనుసంధానం చేయాలని సీఎం జగన్ అన్నారు. నెలకు ఒక మండలంలో నాలుగు సచివాలయాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించాలన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుల్లో రోగుల సంతృప్తి, క్యాంపుల్లో సదుపాయాలు, రోగులకు చేయూత అందించడం, ఆరోగ్య సురక్ష కార్యక్రమంమీద అవగాహన, విస్తృత ప్రచారం వంటి 4 అంశాల మీద తప్పనిసరిగా సమీక్ష చేసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖకు సీఎం జగన్ సూచించారు. ఆరోగ్య సురక్ష మీద ప్రతి వారం క్రమం తప్పకుండా సమీక్షిస్తానని సీఎం జగన్ అన్నారు. ఆరోగ్య శ్రీని ఎలా వినియోగించుకోవాలని తెలియని వ్యక్తి రాష్ట్రంలో ఉండకూడదని, ఆరోగ్య శ్రీ చికిత్సల కోసం వెళ్లే రోగులకు ప్రయాణ ఛార్జీలుకూడా ఇవ్వాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరి ఫోన్లో కూడా ఆరోగ్య శ్రీ యాప్ని డౌన్లోడ్ చేయించాలన్నారు. దీని వల్ల పర్యవేక్షణ మరింత సులభతరం అవుతుందని సూచించారు.

ఆరోగ్య సురక్ష క్యాంపులకు స్పెషలిస్టులను పంపే విషయంలో మరింత శ్రద్ధ వహించాలని సీఎం జగన్ అధికారులకు సూచించారు. క్యాంపుల్లో ఎక్కడా కూడా తొందరపాటు లేకుండా రోగులకు మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు క్యాంపులకు తప్పనిసరిగా నలుగురు వైద్యులు వెళ్లాలని, అందులో ఇద్దరు స్పెషలిస్టులు ఉండేలా చూడాలన్నారు. అలాగే వైద్య పరీక్షలు చేసేటప్పుడు మరింత నిర్ధారణ కోసం అదనపు పరీక్షలు కూడా చేసి, సరైన చికిత్స అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

క్యాంపుల ద్వారా గుర్తించిన 2,841 మంది రక్తహీనత ఉన్న బాలికలకు మందులు, పౌష్టికాహారం ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రక్తహీనతతో ఉన్నవారిని గుర్తించిన వారికి పౌష్టికాహారాన్ని అక్కడే అందించేలా ఎస్ఓపీ రూపొందించాలన్న సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. పుట్టుకతోనే వివిధ రోగాలతో బాధపడుతున్న 251 మందికి అవసరమైన వైద్య సేవలు ప్రారంభించాలన్నారు. నిపుణులైన వైద్యులు ఆరోగ్య సురక్షా శిబిరాలకు వస్తున్నప్పుడు అక్కడే దివ్యాంగ సర్టిఫికెట్లు జారీచేసేలా ఆలోచించాలని సీఎం జగన్ సూచించారు. తిరుపతి తరహాలోనే చిన్నపిల్లలకోసం అత్యాధునిక ఆస్పత్రిని విజయవాడ%--%గుంటూరు, విశాఖపట్నంలలో ఏర్పాటుకు వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రకాశం జిల్లాలో కిడ్నీ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు.

# పేదల ఇళ్ల స్థలాల పంపిణీపై రాజకీయాలు తగవన్న ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 13:
నంద్యాల పట్టణం బొగ్గులైన్, గాంధీనగర్ ప్రాంతవాసులకు పంపిణీ చేస్తున్న ఇళ్ల స్థలాలపై టీడీపీ నాయకులు రాజకీయాలు చేయడం తగదని ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం బొగుగలైన్, గాంధీనగర్ వాసులకు కేటాయించిన ఇళ్ల స్థలాల లేఅవుట్లను పరిశీలించారు. అక్కడ జరుగుతున్న వసతులను అడిగి తెలుసుకొని పనులు వేగవంతంగా చేపట్టాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పేదలకు ఇళ్ల స్థలాలను పంపిణీ చేస్తుంటే టీడీపీ నాయకులు అనవసర రాద్ధాంతం చేస్తూ రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. పేదల ప్రాణాలు ఎంతో విలువైనవని, వారి ప్రాణాలను కాపాడేందుకు, వారి సొంతింటి కలను నెరవేర్చేందుకు తాము మంచి పని చేస్తుంటే టీడీపీ వారు చూస్తూ ఊరుకోలేక కోర్టులకు వెళ్తున్నారన్నారు. ఇది ఎంతో సోచనీయంగా ఉందన్నారు. బొగ్గులైన్, గాంధీనగర్ ప్రాంతంలో నిర్వాసితులకు ఇచ్చిన మాట ప్రకారం కేటాయించిన లేఅవుట్లలో అన్ని మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు. అనవసరంగా కుందూ ప్రాంతంలో నివాసయోగ్యంగా లేదని లేనిపోని రాద్ధాంతం చేయడం తగదన్నారు. ఇళ్ల స్థలాలను ఇవ్వడమే కాకుండా వారికి హౌసింగ్ లోన్ మంజూరు చేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పాంషావలి, సచివాలయ కన్వీనర్ దాల్మిల్ అమీర్, వైఎస్సార్సీపీ నాయకులు దేశం సుధాకర్ రెడ్డి, అనీల్అమృతరాజ్, కిరణ్ కుమార్ మున్సిపల్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

# ప్రిన్సిపాల్ వేధింపులతో బడి మానేసిన విద్యార్థులు.

**-ఏపీ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్. - నెల్లూరు గిరిజన గురుకుల రెసిడెన్షియల్ ప్రిన్సిపాల్ ను తక్షణమే సస్పెండ్ చేయాలి.....**

**విజయవాడలో గిరిజన గురుకుల సెక్రెటరీ కార్యాలయం ఎదుట గిరిజన సంఘాల నేతల నిరసన, వినతి పత్రం అందజేత**

అమరావతి: ఆంధ్రప్రదేశ్ నంద్యాల అక్టోబర్ 13:
గిరిజన విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన గురువులే విద్యార్థుల పట్ల నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం గురుకుల రెసిడెన్షియల్ ప్రిన్సిపాల్ చిన్నచూపు చూస్తూ వేధింపులకు గురి చేయడమే కాకుండా విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం పై బాధ తాళలేక 40 మంది విద్యార్థులు టి సి తీసుకొని ఇండ్లకు వెళ్లారంటే ఎంతవరకు సబబు అని ఏపీ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్, యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసి పెంచలయ్య ప్రశ్నించారు. శుక్రవారం విజయవాడ నగరంలో నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం గురుకుల రెసిడెన్షియల్ ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలంటూ జిపిఎస్, యానాది సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వివిధ గిరిజన సంఘాల నేతలు గురుకుల సెక్రటరీ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర అధ్యక్షులు రాజు నాయక్ పెంచలయ్యలు మాట్లాడుతూ నీరు పేదరికంలో ఉంటూ అట్టడుగునా నివసిస్తున్న గిరిజన విద్యార్థుల పట్ల గురువే ఎముడయాడని అన్నారు. రెసిడెన్షియల్ లో సరైన వసతి సౌకర్యాలు లేక ఎంతో ఇబ్బందులు పడుతున్నప్పటికీ అవే కాకుండా మళ్లీ ప్రిన్సిపాల్ వేధింపులు, కర్ర తీసుకొని కొట్టడం, భోజన సమయంలో విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం విద్యార్థులకు విద్యాబోధన



అందించకుండా ప్రార్థన గీతం సమయంలో ఏ ఒక్కరోజు ప్రిన్సిపాల్ హాజరు కాకపోవడం గమనార్ధమన్నారు. మానసికంగా గిరిజన విద్యార్థులు రెసిడెన్షియల్ స్కూల్లో నరకయాతన అనుభవిస్తున్నారని, ఆఖరికి దిక్కుతోచని స్థితిలో 40 మంది గిరిజన విద్యార్థులు బడి మానేసి టిసి తీసుకొని ఇండ్లకు వెళ్లిపోవడం చాలా బాధాకరంగా ఉందన్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారులకు తల్లిదండ్రులు, గిరిజన సంఘాల నాయకులు ఫిర్యాదు చేసిన ఎటువంటి ఫలితం లేకపోయిందన్నారు. విద్యార్థులకు చదువు దూరం చేసిన ప్రిన్సిపాల్ పై వెంటనే చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రవేట్ పాఠశాలలో చదివించే స్తోమత లేక ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తే విద్యార్థుల పట్ల అధికారులు ఈ విధంగా వ్యవహరించడం సిగ్గుచేటు అన్నారు ఇలాంటి వారిని విధుల నుంచి తొలగించి రిమూవ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం గిరిజన గురుకుల రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ రమణమూర్తికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిపిఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు మల్లికార్జున నాయక్, జిపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి నాయక్, యానాది వెంకటసుబ్బయ్య, పుత్తూరు శ్రీనివాసరావు, కొట్టాల చెరువు శివ నాయక్, గుంటూరు జిల్లా హనుమంతు నాయక్, అంకమరావు, బాపట్ల బ్రహ్మయ్య, సూరిబాబు, రమేష్, అశోక్ నాయక్, నేనావాత్ శంకర్ నాయక్, రామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు



# మండల స్థాయి అధికారులపై కలెక్టర్ ఆగ్రహం.

ఆంధ్ర ప్రగతి మహానంది అక్టోబర్ 13:
మహానంది మండల స్థాయి అధికారులపై నంద్యాల జిల్లా కలెక్టర్ సామూన్ జిలాని శుక్రవారం ఆగ్రహం వ్యక్తం చేశారు. మహానంది లోని తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ మండల స్థాయిలో పరిష్కారం కావాల్సిన వాటిని పరిష్కరించకుండా నాన్చుడి ధోరణిలో మండల స్థాయి అధికారులు ఉన్నారని పద్ధతి మార్చుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ముఖ్యంగా రెవెన్యూ కు సంబంధించి ఎక్కువ ఫిర్యాదులు అందుతున్నట్లు తెలిపారు. మండల పరిషత్ అధికారులు కూడా గ్రామాల్లోని సమస్యలు పట్టించుకోవడంలేదని తమ దృష్టికి వస్తున్నాయని మండల స్థాయిలో పరిష్కారం కానివి తమ దృష్టికి తీసుకొని రావాల్సి ఉంటుంది అన్నారు. అలాంటిది ఫిర్యాదుదారులు నేరుగా తమకు ఫిర్యాదు చేస్తున్నారని ఇలా జరిగితే మండల స్థాయిలోని అధికారులు ఏం చేస్తున్నట్లు అని ప్రశ్నించారు. సచివాలయ సిబ్బంది సమయానికి ముందే ఇంటికి వెళ్ళిపోతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. మండల స్థాయి అధికారులు వారంలో నాలుగు రోజులు గ్రామ సచివాలయం తనిఖీ చేయాల్సి ఉంటుందన్నారు. మహానంది బోయలకుంట్ల రహదారిలోని ఎం సి ఫారం మహానంది మధ్యన రోడ్డు గుంతలమయం కావడంతో యాత్రికులు మరియు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని దీనికి తోడు ఈ రహదారిలో రాత్రిపూట ప్రయాణం చేయాలంటే దొంగల భయం నెలకొందని రోడ్డు వేస్తే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుంది కొంతమంది జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో జెసి రాహుల్ కుమార్ రెడ్డి ఆర్డీవో శ్రీనివాసులు డిప్యూటీ సీఈవో సుబ్బారెడ్డి ఇతర జిల్లా మండల స్థాయి అధికారులు ఎంపీపీ యశస్విని జడ్పిటిసి మహేశ్వర్ రెడ్డి మహానంది ఎస్సై నాగేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

# ప్రజలకు ఇచ్చిన మాటను నెరవేర్చానని...

# ప్రజల మెప్పు పొందడం. సంతృప్తినిచ్చిందన్న ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 13:
31వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టిన సందర్భంగా వార్డు ప్రజలు స్థానికంగా ఉన్న సమస్యలను తెలియజేస్తూ ప్రధానంగా రోడ్డు, డ్రైన్లను ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. ఈ నేపథ్యంలో వారికి రోడ్లు, డ్రైనేజ్ వేయించాకే తాను వార్డులో అడుగుపెడతానని నాడు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. శుక్రవారం 31వ వార్డులో 23లక్షల 50వేల రూపాయలతో నిర్మించిన రోడ్డు, డ్రైనేజ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. వీరితోపాటు మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా, వైస్ చైర్మన్ పాంషావలి, స్థానిక కౌన్సిలర్ అనురాధ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఎంతో వినూత్నమైన, ప్రతిష్టాత్మకమైన కార్యక్రమన్నారు. ప్రజలతో ఉంటూ ప్రజల సమస్యలను వారి గడప వద్దకు వెల్లి తెలుసుకొని వారి సంక్షేమాభివృ ద్ధిని చేపట్టడం జరుగుతుదన్నారు. ఇలాంటి కార్యక్రమం ద్వారా



31వ వార్డులో చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో స్థానిక ప్రజలు సి సి రోడ్డు, డ్రైనేజ్ లేక ఇబ్బంది పడుతున్నామని, వాటిని చేపట్టాలని కోరడం జరిగిందన్నారు. వారికి ఇచ్చిన మాటను నెరవేరుస్తూ నేడు ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ప్రజల్లో సంతోషం చూస్తుంటే తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందన్నారు. అలాగే వార్డులో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ దాల్మిల్ అమీర్, మాజీ కౌన్సిలర్ పుల్లమ్మ, వెంగళ్రెడ్డి, నంద్యాల జిల్లా వైఎస్సార్సీపీ లీగల్ సెల్ అధ్యక్షుడు రామసుబ్బయ్య, వైఎస్సార్సీపీ నాయకులు వెంకటసుబ్బయ్య గౌడ్, భాస్కర్రెడ్డి, మునాఫ్, బషీర్, మున్సిపల్ ఇంజనీర్లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ప్రథమ స్థాయి పరిశీలనకు రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరుకండి.

**-జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబర్ 13:
ఈ నెల 16 నుండి ప్రారంభమయ్యే ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ప్రథమ స్థాయి పరిశీలన పారదర్శకంగా నిర్వహించేందుకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ సూచించారు. శుక్రవారం



కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఈవియంల ఫస్ట్ లెవెల్ చెక్ ప్రక్రియపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ పుల్లయ్య, కాంగ్రెస్ పార్టీ తరఫున సయ్యద్ రియాజ్ భాష, తెలుగుదేశం పార్టీ తరఫున శివరామిరెడ్డి, వైయస్సార్ సిపి పార్టీ తరఫున అనిల్ అమృతరాజు, సిపిఎం ప్రతినిధి పూల నరసింహులు, సిపిఐ తరఫున రంగనాయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ నెల 16 నుండి వచ్చే నెల 10వ తేదీ వరకు నిర్వహించే ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ప్రథమ స్థాయి పరిశీలన కు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరు కావాలని కోరారు. జిల్లాకు వచ్చిన 5129 బ్యాలెట్ యూనిట్లు, 3010 కంట్రోల్ యూనిట్లు, 4,930 వివి ప్యాట్లకు సంబంధించిన ప్రతి ఈవీఎం మొదటి స్థాయి పరిశీలన చేపట్టడం జరుగుతోందన్నారు. ఈవీఎంలను అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా విభజించి సక్రమంగా పనిచేసే తీరును రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో పరిశీలించి సీల్ చేసి గోడౌన్లో భద్రపరుస్తామన్నారు. మళ్లీ ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలోనే ఓపెన్ చేయడం జరుగుతుందన్నారు. ఎఫ్ ఎల్ సి సూపర్వైజర్ గా జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో సుబ్బారెడ్డి, నోడల్ అధికారిగా డిఆర్ఓ పుల్లయ్య వ్యవహరిస్తారన్నారు. దాదాపు 25 రోజులపాటు జరిగే ఎఫ్ ఎల్ సి ప్రక్రియకు రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ పేర్లను ప్రతిపాదించి గుర్తింపు కార్డులు పొందాల్సిందిగా కలెక్టర్ సూచించారు. జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ప్రథమ స్థాయి పరిశీలన ప్రక్రియ అంతా సీసీ కెమెరాల నిఘా పర్యవేక్షణలో జరుగుతుందన్నారు. వెబ్ కాస్టింగ్ ద్వారా కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమిషన్ పర్యవేక్షిస్తుందన్నారు.

# ముందస్తు దసరా శరన్నవరాత్రి సంబరాలు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 13:
దసరా ఆధ్యాత్మికత పరిమళం గుభాలించిన వేళ నంద్యాల పట్టణంలోని ఆత్మకూరు బస్టాండ్ సమీపంలోని బాల అకాడమీ పాఠశాల యందు "దసరా సరదా సంబరాలు" వేడుకలో భాగంగా ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలను అట్టహాసంగా నిర్వహించారు. విద్యార్థులు నవదుర్గ వేషధారణలతో అందరినీ ఆకట్టుకున్నారు. ఈ వేడుక సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ యం.జి.వి. రవీంద్రనాథ్ మరియు ప్రిన్సిపల్ శ్రీమతి మాధవీలత మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తు ఈ విజయదశమి హిందువుల ప్రముఖ పండుగ దసరా నవరాత్రులు శక్తి ఆరాధనతో కొనసాగుతాయి బ్రహ్మ ఇచ్చిన వర గర్వంతో ముల్లోకాలను అల్లకల్లోలం చేసి దేవతలను సైతం పీడిస్తున్న మహిషాసురుడును త్రిమూర్తుల శక్తి స్వరూపమైన దుర్గా మహిషాసురమర్దినిగా అవతరించి తొమ్మిది రోజులపాటు యుద్ధం చేసి దశమి రోజు మహిషాసురుడిని సంహరిస్తుంది. అదేవిధంగా ఈరోజు రాముడు రావణుని పై విజయం సాధించిన రోజు పాండవులు తమ



ఆయుధాలను శమీ వృక్షం పై నుండి తీసిన రోజు ఇలా అన్ని శుభాలను సుఖాలను లోకాలకు అందించిన శుభదినం విజయదశమి ఈరోజున అన్ని కార్యాలయాలలో నిర్వహించే ఆయుధ పూజ ఆ సంవత్సరమంతా తిరుగులేని విజయాన్ని అందిస్తుందని ప్రజల నమ్మకం అదేవిధంగా ఈరోజు శమీ వృక్షాన్ని పూజించి జమ్మి ఆకులను పెద్దలకు ఇచ్చి వారి ఆశీర్వాదాలు పొందుతారు ఇలా సర్వ మంగళ శుభాలను అందించే పండుగ విజయదశమి అని విజయదశమి యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారుఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ యం.జి.వి. రవీంద్రనాథ్ ప్రిన్సిపల్ మాధవీలత మేడం విద్యార్థినీ విద్యార్థులు మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చనిపోయిన హెూంగార్డు కుటుంబాలకు ఆర్థిక సహాయం.

**-జిల్లా ఎస్పీ శ్రీ కె.రఘువీర్ రెడ్డి**

ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 13:
నంద్యాల జిల్లాలోని నంద్యాల యూనిట్ లో పనిచేస్తు అనారోగ్య కారణంతో మరణించిన డి.రామచంద్ర రాయ్ %ఎస్త్ర% 274, కుటుంబసభ్యులకు ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా చేయడానికి వారికి ఆర్థిక సహాయంగా నంద్యాల,కర్నూలు జిల్లాల హెూంగార్డులు అందరూ కలిసి




2,00,000/- రూపాయల చెక్కును డి.రామచంద్ర రాయ్ భార్య రామనమ్మకు నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి చేతుల మీదుగా నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయం లో అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీజి. వెంకట రాముడు, అడిషనల్ ఎస్పీ చంద్రబాబు, ఆర్మ్డ్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ సుధాకర్ పాల్గొన్నారు.

# ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**-స్టడీ మెటీరియల్లు అందజేస్తున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి**

సంగారెడ్డి జిల్లా శాసనసభ నియోజకవర్గ జహీరాబాద్ జానారెడ్డి అక్టోబర్ 13విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహిం చాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు తిరుపతిరెడ్డి అన్నారు. మాజీ మంత్రి, మండల పరిధిలోని రేజింతల్లో పదో తరగతి విద్యార్థులకు జహీరాబాద్ నియోజక వర్గం కాంగ్రెస్ చీఫ్ కో-ఆర్డినేటర్ డాక్టర్ చం ద్రశేఖర్ అందజేసిన స్టడీ మెటీరియల్లు శని వారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో అన్ని జెడ్పీహెచ్ఎ స్తోతో పాటు కేజీబీవీ పాఠశాలల్లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులందరికీ ఉచితంగా స్టడీ మెటీరియల్లు పంపిణీ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యక ర్తలు పాల్గొన్నారు.

ఆంధ్ర ప్రగతి
తెలుగు దినపత్రిక



# స్పందన సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపండి.

## మండల స్థాయి స్పందనకు 45 దరఖాస్తులు. -జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల/మహానంది, అక్టోబర్ 13: జగనన్నకు చెబుదాం – స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదులకు శాశ్వత పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం మహానంది మండల కేంద్రంలోని తాశీల్దార్ కార్యాలయంలో మండల స్థాయి జగనన్నకు చెబుదాం – స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులను జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్, జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ పుల్లయ్య ఇతర జిల్లాధికారులు దరఖాస్తుదారుల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ స్పందన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి నిర్ణీత కాల పరిమితిలోగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు మహానంది మండలంలో రీఓపెన్ అయిన కేసులు 33 ఉన్నాయని... ప్రజలు సంతృప్తి చెందే స్థాయిలో పరిష్కరించకపోవడం వల్లే మళ్ళీ మళ్ళీ రీఓపెన్ అవుతున్నాయన్నారు. ఇక్కడికి వస్తున్న సమస్యలన్నీ మండల స్థాయిలో పరిష్కరించే సమస్యలే వున్నాయని స్థానిక అధికారులే పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రతిరోజు సచివాలయాల్లో 3 నుండి 5 గంటల వరకు స్పందన కార్యక్రమాన్ని నిర్వహించడంతోపాటు మండల స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసుకొని సమస్యల పరిష్కారంపై చర్యలు తీసుకోవాలన్నారు. రెవెన్యూ సర్వీసులకు సంబంధించి అనేక సమస్యలు వస్తున్నాయన్నారు. మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది కోఆర్డినేషన్ చేసుకుని నిర్దేశిత కాల పరిమితిలోగా పరిష్కరించాలన్నారు.

మండల స్థాయి స్పందనలో కొన్ని వినతులు

1)పుణ్యక్షేత్రమైన మహానంది నుండి అగ్రికల్చర్ కాలేజీ వరకు మూడు కిలోమీటర్ల మేర రోడ్డు ఛిద్రమైనందని మరమ్మతులు చేయించవలసిందిగా మండల జర్నలిస్టులు కోరుతూ జిల్లా కలెక్టర్ కు



దరఖాస్తు సమర్పించుకున్నారు.

2) మహానంది మండల కాపురస్తురాలైన మాధవి తనకి ఒంటరి మహిళ క్రింద పెన్షన్ 200 రూపాయల నుండి 2250 రూపాయల వరకు వచ్చేదని... ప్రస్తుతం ఒంటరి మహిళ పెన్షన్ నిలిపివేసిన కారణంగా కుటుంబ పోషణ చాలా భారమైందని కావున తనకు ఒంటరి మహిళ పెన్షన్ ఇప్పించి నా కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తును సమర్పించుకున్నారు.

3) మహానంది మండలం అబ్బీపురం గ్రామంలో జగనన్న కాలనీలో మంజూరు చేసిన లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రెండు మూడు ప్లాట్లు ఉన్నాయని మరియు గతంలో కూడా ప్లాట్లు ఉన్న వారు కూడా ప్లాట్లు పొందారని... మాకు ఎలాంటి ప్లాట్లు లేవు.. ప్లాట్లు లేని వాళ్ళము చాలా మంది వున్నామని, మాపై దయవుంచి మాకు ప్లాట్లు వచ్చేలా తగు న్యాయం చేయగలరని కోరుతూ అబ్బీపురం గ్రామ ప్రజలు జిల్లా కలెక్టర్ కు దరఖాస్తును సమర్పించారు.

4)మహానంది మండలం చెంచులక్ష్మి గూడెం ప్రజలు తెలుగుగంగ ప్రధాన కాలువ బర్రెల బ్రిడ్జి సమీపంలో 11 సంవత్సరాలుగా 66 కుటుంబాలు జీవనం సాగిస్తున్నామని.. త్రాగునీటి సమస్యపై కలెక్టర్ గారికి మొర పెట్టుకోగా మాకు నీళ్ళ టాంక్ మంజూరు చేశారని... టాంక్ పనులు ప్రారంభిస్తుంటే అటవీ శాఖాధికారులు నిర్మాణాన్ని అడ్డుకుని పనులను నిలిపివేస్తున్నారని కావున మాపై దయవుంచి మా సమస్యను పరిష్కరించి త్రాగునీటి టాంకి నిర్మాణ పనులను ప్రారంభించాలని కోరుతూ చెంచులక్ష్మి గూడెం ప్రజలు జిల్లా కలెక్టర్ కు దరఖాస్తును సమర్పించుకున్నారు.

మండల స్థాయి స్పందన కార్యక్రమంలో 45 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.





# అవగాహన లేకుండా మాట్లాడితే ఎలా.?

ఆంధ్ర ప్రగతి మహానంది అక్టోబర్ 13:

అవగాహన లేకుండా మాట్లాడితే ఎలా అని మహానంది మండలం బొల్లవరం మరియు ఇతర గ్రామాల రైతులు ప్రశ్నిస్తున్నారు. మండల స్థాయి ప్రజా ప్రతినిధి అయి ఉండి మీడియా ముందు తెలుగు గంగ ప్రధాన కాలువ పదవ బ్లాక్ కు సంబంధించి వివరాలు మీడియా సమక్షంలో వివరిస్తూ తాము చేసిన తప్పు కప్పిపుచ్చుకోవడానికి రైతులను మరియు మీడియాను తప్పుదోవ పట్టించడం ఏమిటని రైతులు ఆరోపిస్తున్నారు. గ్రామాల మధ్య సాగునీటి వివాదాన్ని పరిష్కరించాల్సింది పోయి సొంత గ్రామానికి మేలు చేసే విధంగా మాట్లాడడం విడ్డూరంగా ఉందని విమర్శిస్తున్నారు. పదవ బ్లాక్ జమాలయ దర్గా వద్ద సాగునీరు రెండు మార్గాల్లో పోవడానికి అధికారులు ఏర్పాటుచేసిన బండ్ తన అనుచరులతో తొలగించడం జరిగిందని రైతులు ఆరోపిస్తున్నారు. అనంతరం కొంతకాలానికి రైతులు తాత్కాలిక ఏర్పాటు చేసుకున్న ఏర్పాట్లను కూడా ఆ ప్రజా ప్రతినిధి అనుచరుల చేత తొలగించడం వివాదాస్పదంగా మారినట్లు తెలుస్తుంది. దీనికి సంబంధించి నాకు తెలియకుండా అధికారులు తొలగించిన ప్రాంతంలో బండ్ నిర్మాణం చేపడితే సస్పెండ్ చేసి ఇంటికి పంపిస్తామని వివాదాస్పద వ్యాఖ్యలు చేశారన్న దానిపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆ గ్రామానికి మాత్రమే ప్రజా ప్రతినిధి యా లేక ఇతర గ్రామాలకు కాదా అని విమర్శలు వెల్తున్నాయి. ఆ ప్రజా ప్రతినిధి నిధులు వెచ్చించి గ్రామాలకు సాగు తాగునీరు రవాణా సౌకర్యం కల్పిస్తే పేరు వస్తుందని అక్రమంగా నీటిని తరలిస్తే ఆ గ్రామానికి పరిమితం కావాల్సి వస్తుందని వివిధ గ్రామాల రైతులు ఆరోపిస్తున్నారు. 11వ బ్లాక్ లక్షల రూపాయలు అభివృద్ధి చేసిన ఆ నీటిని సక్రమంగా వినియోగించుకోవడంలో ఆ ప్రజాప్రతినిధి విఫలం అవుతున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

# తనిఖీలు నిర్వహించిన పోలీసులు

జహీరాబాద్ మొగుడంపల్లి. మండలం మాడ్గి గ్రామ శివారులోని 65.వ జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన బార్డర్ చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీల్లో ఇవ్వాళ మొత్తం 4.లక్షల రూపాయలు సీజ్ చేశారు పోలీసులు. ఒకటి 3.లక్షల రూపాయలు..మరొకటి.లక్షా రూపాయలు స్వాధీనం చేసుకున్న చిరక్ పల్లి ఎస్ ఐ నరేష్ .వారి పోలీస్ సిబ్బంది తో చెక్కింగ్ లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలు అమలులోకి వచ్చిన నేపథ్యంలో ఎలాంటి ఆధారాలు లేకుండా డబ్బు,వస్తువులు, ఆభరణాలు కానీ తిస్కవెళ్ళే అవకాశం లేదు. తనిఖీల్లో పట్టుపడితే సరైన ఆధారాలు చూపిస్తే నిరభ్యంతరంగా వెళ్లిపోవచ్చు,ఆధారాలు లేకపోతే అలాంటి సొమ్మును సీజ్ చేసి ఆదాయపు శాఖకు సమాచారం అందిస్తారు అన్నారు..కోడ్ ముగిసేంత వరకు నిబంధనలు పాటించకపోతే ఎంతటి వారికైనా చెక్ పడాల్సిందే ఎస్సై నరేశ్ తెలియజేశారు.

# నేడు దివంగతనేత మాజీ మంత్రివర్యులు కీ.శే శ్రీ మొహమ్మద్ ఫరీదుద్దీన్ జయంతి

(జహీరాబాద్ దివంగతనేత మాజీ మంత్రివర్యులు కీ.శే శ్రీ మొహమ్మద్ ఫరీదుద్దీన్ జయంతి సందర్భంగా పస్తపుర్ చౌరస్తా సమీపంలోని జహీరాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఉ:11:00 గంటలకు జయంతి వేడుకలు నిర్వహించడం జరుగుతుంది అని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయ సిబ్బంది తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో ని ఆయా మండలాల్లోని కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు హాజరై ఘనా నివాళులర్పించాలన్నారు.

# అక్టోబర్ 15న హైద్రాబాద్ లో దళిత సమ్మిట్ రాష్ట్ర సదస్సు ను చేయండి

**- కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్**



(సంగారెడ్డి

అక్టోబర్ 15న హైదరాబాదులో దళిత సమ్మిట్ రాష్ట్ర సదస్సు ను జయప్రదం చేయాలని దళిత హక్కులు రాజ్యాంగం రిజర్వేషన్లు పరిరక్షణ కోసం దేశవ్యాప్త ఉద్యమం చేపడతామని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ అన్నారు..శుక్రవారం సంగారెడ్డి లో కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) కార్యకర్తల సమావేశం సంఘం జిల్లా కార్యాలయంలో జరిగింది..ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు దాటిన దళితులు గిరిజనులు బలహీనవర్గాలు మైనారిటీ మహిళల అభ్యున్నతి కోసం రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు నేటికీ నెరవేరులేదని అన్నారు.ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు శివకుమార్, జిల్లా కమిటీ సభ్యులు దత్తు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను గడపగడపకు వివరించిన : కాట శ్రీనివాస్.. గౌడ్




బొల్లారం) పటాన్ చెరు నియోజకవర్గం గుమ్మడిదల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను గడపగడపకు తిరుగుతూ ప్రజలకు పథకాలను వివరిస్తున్న సందర్భంగా గ్రామ మహిళలు హారతులతో పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ గారికి ఘన స్వాగతం పలికారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. సభలో నాగిరెడ్డిగూడెం గ్రామస్తులు కాట శ్రీనివాస్ గౌడ్ గారి చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల సంక్షేమాన్ని విస్మరించాయని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు అండగా ఉంటుందని చెప్పారు, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపిస్తే 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ ద్వారా ప్రజలకు 5 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తామని, ప్రతి మహిళకు 2500 ఇస్తామని, ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం, రైతు రుణ మాఫీ చేస్తామని మరియు రేషన్ షాపులో 9 రకాల వస్తువులను అందిస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు పథకాల హామీలను గెలిచిన వంద రోజుల్లో అమలు చేసి తీరుతుందని అన్నారు, ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించి ఆశీర్వదించాలని ఆయన కోరారు .ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, మండల్ ప్రెసిడెంట్స్ నర్సింగ్ రావు, వడ్డె క్రిష్ణ, సుధాకర్ గౌడ్, ఎంపీపీ రవీందర్, వైస్ ఎంపీపీ గంగు రమేష్, ఎంపీటీసీలు నాగేందర్ గౌడ్, గోవర్ధన్ గౌడ్, ప్రతాప్ రెడ్డి, జనరల్ సెక్రటరీలు నరసింహ రెడ్డి, బాలక్రిష్ణ, శ్రీను, సర్పంచ్ నీలమ్మ, ఉప సర్పంచులు రాజు, బాసిరెడ్డి, సంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యామ్ రావు, సంగారెడ్డి జిల్లా మైనారిటీ ప్రెసిడెంట్ హబీబ్ జానీ, సంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ నరసింహ రెడ్డి, సంగారెడ్డి జిల్లా కన్వీనర్ వాజీద్, మాజీ ప్రెసిడెంట్ వీరారెడ్డి, మున్సిపాలిటీ ప్రెసిడెంట్ జైపాల్ రెడ్డి, అసెంబ్లీ ఎస్ సి సెల్ ప్రెసిడెంట్ మహేష్, యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్, జయశంకర్ గౌడ్, భాస్కర్, కిష్టాగౌడ్, రవి, మహిపాల్ రెడ్డి, శంకర్, వాసుదేవ్ రెడ్డి, జైపాల్ రెడ్డి, రాజు, బి సి సెల్ శంకర్, ఎస్ సి సెల్ భిక్షపతి, కాంగ్రెస్ పార్టీ నాయకలు, కార్యకర్తలు, కె ఎస్ జి యువసేన సభ్యులు పాల్గొన్నారు.